

## ఐక్య కార్యాచరణతోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలోని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

4

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 05, అక్టోబర్ 2023 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పత్తి కొనుగోలుకు ఆరు

# సీసీఐ కేంద్రాలు

- జిల్లా వ్యాప్తంగా 1.85 లక్షల ఎకరాల్లో పత్తి సాగు
- 1.40 లక్షల కాటన్ దిగుబడికి అవకాశం
- ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, ఏన్కూర్, మద్దులపల్లి కేంద్రాల్లో సీసీఐ కొనుగోలుకు ప్రతిపాదనలు
- అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయిక్ అధ్యక్షతన సమావేశం




వనం నాగయ్య, కెరటం న్యూస్

2023-24 కాటన్ మార్కెటింగ్ సీజన్ ఆక్షన్ ప్లాన్ మీటింగ్ అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయిక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం ఈ సీజన్లో పత్తి 1,85,000 ఎకరాలలో పంట సాగు చేయడం జరిగినది. వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం 1,40,000 మెట్రిక్ టన్నుల పంట వచ్చే అవకాశం ఉన్నది. ఈ పత్తి పంట అక్టోబర్ 3వ వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నది. ఈ సమావేశంలో 6 సీసీఐ సెంటర్లను ప్రతిపాదన చేయడం జరిగినది అవి ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, ఏన్కూర్ మరియు మద్దులపల్లి ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలను సమీక్షించడం జరిగినది. 2023-24 మార్కెటింగ్ సీజనులో భారత పత్తి సంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారి ద్వారా పత్తి పంటను అమ్ముకొని కనీస మద్దతు ధర క్వింటాళ్ల కి రూ.7020లు పొందాలంటే మీ సమీపంలో గల వ్యవసాయ విస్తరణ మిగతా 2లో..



## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన

# మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఒక అన్న లాగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లోని 27వ డివిజన్ ప్రకాష్ నగర్ సెయింట్ జోసెఫ్ స్కూల్, 22వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, క్యాంప్‌లోని హాల్ నందు చీరలను మహిళలకు మంత్రి పువ్వాడ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను అన్ని మండల, గ్రామాల్లో ఎర్పాటు చేసిన కేంద్రంలో పంపిణి చేస్తున్నారని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మహిళలకు బతుకమ్మ చీరలను మంత్రి పువ్వడం లాంఛనంగా పంపిణీ కార్యక్రమాన్ని పంపిణి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాల పండుగలకు తోఫాలతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి మిగతా 2లో..

## బీఆర్ఎస్ కార్యకర్తలకే

# సంక్షేమ పథకాలు

అజయ్ తీరు మార్చుకోకపోతే ప్రజలే గుణపాఠం చెపుతారు: అఖిలపక్షం




2

## ఆడబిడ్డలకు చీరల పంపిణీ

# నా అదృష్టం

- మహిళా సంక్షేమ పథకాలు అమల్లో దేశంలోనే మొదటి స్థానంలో ముఖ్యమంత్రి కేసీఆర్
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

కెరటం న్యూస్, భద్రాచలం ప్రతినిధి

250 డిజైన్లలో రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కో ట్ల చీరలు రూ.354 కోట్లతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పండుగ గా బతుకమ్మ వేడుకలకు తెలంగాణ ఆడబిడ్డల కు ఉచితంగా చీరెలు పంపిణీ చెయ్యడం దేశం లోనే తెలంగాణ ఖ్యాతిగడించిందిందని ఎమ్మె ల్సీ తాతా మధుసూదన్ లబ్ధిదారుల హర్షధ్వా నాల నడుమ ప్రకటించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తాను విచ్చేసి భద్రాద్రి ఆడబిడ్డలకు మిగతా 2లో..



# పత్తి కొనుగోలుకు ఆరు సీసీఐ కేంద్రాలు



(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు, మండల వ్యవసాయ అధికారులు జిల్లా వ్యవసాయ అధికారి వారి ద్వారా రైతు పండించిన పత్తి పంటను ఖచ్చితంగా ఆధార్ నెంబర్ కలిగి ఉన్నట్లు రుజువును సమర్పించాలి. మరియు వేలిముద్ర (బయోమెట్రిక్ విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ చేయించుకోవాలి. ఏదైనా కారణం వల్ల వేలిముద్ర విధానం అవలంబించాలి. ద్వారా ఆధార్ ప్రమాణీకరణ విఫలమైతే ఈ క్రింది పరిష్కార మార్గాలు ఇలా ఉన్నాయి. వేలిముద్రల నాణ్యత తక్కువ ఉన్నట్లయితే, కంటి శుక్లాలు (ఐరిష్ స్కాన్) లేదా ముఖ ప్రమాణీకరణ విధానం ద్వారా, వేలిముద్రలు లేదా కంటి శుక్లాలు (ఐరిష్ స్కాన్) లేదా ముఖ ప్రమాణీకరణ విజయవంతం కానట్లయితే ఒక్కసారి మాత్రమే ఉపయోగించే (వన్ టైం పాస్ వర్డ్) లేదా కాలపరిమితితో కూడిన ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం (టైం బెస్ట్ వన్ టైం పాస్ వర్డ్ ద్వారా ప్రమాణీకరణ అందించబడుతుంది. బయోమెట్రిక్ లేదా ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం (వన్ టైం పాస్ వర్డ్) లేదా కాలపరిమితితో కూడిన ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం (టైం బెస్ట్ వన్ టైం పాస్ వర్డ్) ద్వారా ప్రమాణీకరణ సాధ్యంకాని అన్ని సందర్భాలలో భౌతిక ఆధార్ లేఖపై ముద్రించబడిన క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రమానీకరణ అందించబడుతుంది. ఆధార్ నంబర్ కలిగిలేని పక్షంలో ఆధార్ నమోదు గుర్తింపు పత్రము మరియు వీటిలో ఏదేని ఒక ధ్రువీకరణ పత్రము అనగా శాశ్వత ఖాతా సంఖ్య పాన్ కార్డ్ లేదా పాస్ పోర్ట్ లేదా ఓటరు గుర్తింపు కార్డు లేదా ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీసు పాస్ బుక్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా గెజిటెడ్ అధికారి జారీ చేసిన వ్యక్తి ఫోటో ఉన్న గుర్తింపు కార్డు లేదా మంత్రిత్వ శాఖ ద్వా రా పెర్కోనబడిన ఏదైనా ఇతర పత్రం తదుపరి రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా! పై విధంగా ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తరువాతనే పత్తి పంట కొనుగోలు ప్రక్రియ మొదలవుతుంది. ఆధార్ ప్రమాణీకరణ జరగని పక్షంలో పత్తి పంట కొనుగోలు చేయబడదు. తిరస్కరించబడును పత్తి పంట కొనుగోలు కేంద్రం నుండి తిరిగి వెనక్కి పంపబడును. కావున రైతులు తప్పని సరిగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికా రులు మండల వ్యవసాయ అధికారులు జిల్లా వ్యవసాయ అధికారి వారి ద్వారా వెంటనే తమ పత్తి పంటను ఆధార్ ప్రమాణీకరణ చేయించుకోగలరు. అలాగే పత్తి రైతు సోదరులు పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రమునకు తీసుకొను వచ్చు క్రమంలో నాణ్యత ప్రమాణాల దృష్ట్యా మాత్రమే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుంది. కావున రైతులు నాణ్యతమైన పత్తిని కొనుగోలు కేంద్రమునకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందగలరు అని తెలియజేయడమైనది. తేమశాతం 8శాతం నుండి 12శాతం వరకు వున్న పత్తి ని సీసీఐ వారు కొనుగోలు చేయుదురు. పత్తి యొక్క సహజమైన రంగు మారకూడదు. నాణ్యతను బట్టి వివిధ రకాల పత్తిని వేరు వేరుగా మరియు లూజుగా కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చినచో మద్దతు ధర లభించును. తేమ శాతం 8శాతం కన్నా ఎక్కువగా ఉన్న యెడల ఒక్కో శాతానికి మద్దతు ధర నుండి 1శాతం రేట్ తగ్గింపబడును. 12శాతం శాతం కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలు చేయరు. నాణ్యత లేని పత్తిని రంగు మారిన పత్తిని వర్షానికి తడిచిన పత్తిని సీసీఐ వారు కొనుగోలు చేయరు. మరో విషయం రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా! పై విధంగా ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తరువాత పత్తిపంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తదుపరి ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతా సంఖ్యకు మాత్రమే డబ్బులు జమచేయబడును. అలాగే ఆధార్ తో బ్యాంకు ఖాతా అనుసంధానం చేయబడనిచో డబ్బులు తమ ఖాతాలో జమచేయబడవు. కావున పత్తి రైతులందరూ తమ బ్యాంకు ఖాతాను ఆధార్ తో లింక్ చేయించు కోవలసిందిగా మా యొక్క మనవి అదే విధముగా వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోగలరు. సి.సి.ఐ పత్తి రైతులకు చెల్లింపులు నేరుగా ద్వారా వారి ఆధార్ కి లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుంది. ఇది ఆన్లైన్ ఇ-పేమెంట్ సిస్టం ద్వారా జరుగును. సమావేశానికి ఎమ్.ఎ అలీమ్, జిల్లా మార్కెటింగ్ అధికారి, విజయనిర్మల, జిల్లా వ్యవసాయ అధికారి, లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ వారు, ఫైర్ డిపార్ట్మెంట్ వారు, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ వారు, కాటన్ పర్చేజ్ ఆఫీసర్స్, విద్యుత్ శాఖ వారు, కాటన్ మార్కెట్ సెక్రటరీస్ అర్. సంతోష్ కుమార్, సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ నేలకొండపల్లి, అర్ మల్లేశం సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం, కె. చంద్ర శేఖర్ సెక్రటరీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర, ఆర్ ప్రసాద్ సెక్రటరీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైరా, యన్. శ్రీనివాస్ రావు సెక్రటరీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైరా, పి వీరాంజనేయులు సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి, జిన్నింగ్ మిల్ ఓనర్స్ ట్రేడర్స్ హాజరయ్యారు.

## కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్నాయని అర్హులైన పేదలకు మంజూరు కావడం లేదని అఖిలపక్ష నాయకులు అన్నారు. మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఎం రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గృహ లక్ష్మీ పథకంలో అనేక అవకతవకలు జరిగాయని విమర్శించారు. భూములు, ఇళ్ళు ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలకే గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు కట్టబెట్టారన్నారు. బిఆర్ఎస్ లో కూడా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా అజయ్ ప్రధాన అనుచరులే పథకాలన్నీ దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. మంత్రి పువ్వాడ అజయ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా కాకుండా కేవలం ఖమ్మం నియోజకవర్గానికే మంత్రిగా పనిచేస్తూ తన అనునీయులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో అజయ్ కు ప్రజలే తగురీతిలో గుణపాఠం చెప్తారని తెలిపారు. అక్రమ కేసులు బనాయిస్తూ అఖిలపక్ష నాయకులను ఇబ్బంది పెట్టాలని చూస్తే మీ ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరించారు. గృహలక్ష్మి, దళిత బంధు పథకాలను రీ- సర్వే చేయించి అర్హులైన పేదలకు పథకం వర్తించేలా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు జావిద్, ప్రజా పంథా మండల కార్యదర్శి కేళ్ళోత్ లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు తక్కెళ్లపాటి భద్రయ్య ,బీఎస్పీ జిల్లా నాయకులు అయితగాని శ్రీనివాసరావు, జనసేన మండలాధ్యక్షుడు స్రవంత్, అఖిల పక్ష పార్టీల నాయకులు ఇర్లపూడి గ్రామ సర్పంచ్ కేలోతు దేవ్ సింగ్, వి వెంకటయపాలెంఎంపీటీసీ యారగర్ల హన్మంత రావు, కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, మారం కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు తమ్మినేని నాగేశ్వరరావు, రెంటాల ప్రసాద్, రామ్మూర్తి, దుంపటి నగేష్, నాయకులు పాపారావు, షేక్ ఇమామ్, కొటేష్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, చింతల రమేష్. బాతుల సుధాకర్, వెంకట నరసయ్య, పాపయ్య పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి..)



రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి సాదిస్తు ముందుకు సాగుతోందని తెలిపారు. 250 డిజైన్లలో రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల చీరలు రూ. 354 కోట్లతో చేనేత కార్మికు లకు పని కల్పిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ చేసి పంపిణి చేస్తున్నారని అన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించా రని 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారన్నారు. విశ్వ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచిం దని, ఒకప్పుడు బతుకమ్మ అడలంటే ఏదో తప్పు చేసినట్టు చేసే వారని కానీ నేడు జాగృతి అధ్యక్షురాలు కవిత గారి నేతృత్వంలో ఇతర దేశాల్లో కూడా సంప్రదాయంగా బతుకమ్మ ఆడి ప్రతిష్టను పెంచారని అన్నారు.

మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గారు గడచిన 10 ఏళ్లుగా బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్నారని అవన్నీ నేనే స్వయంగా ప్రతి ఏడాది పంపిణి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, గజ్జెల లక్ష్మీ, సరస్వతి రవి నాయక్, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, గోళ్ళ చంద్రకళ, దొడ్డా నగేష్, విద్యాచందన, తహశీల్దార్ స్వామి, మున్సిపల్ అధికారులు, నాయకులు ఉన్నారు.

# ఆడబిడ్డలకు చీరల పంపిణీ నా అదృష్టం

(మొదటి పేజీ తరువాయి..)

చీరలు పంపిణీ చెయ్యడం తన అదృష్టమన్నారు. చేనేత కార్మికులకు పని కల్పిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ చేసి పంపిణి చేస్తున్నారని అన్నారు. వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించారని 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారన్నారు. బతుకమ్మ చీరలతో పాటు వివిధ లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను సైతం లబ్ధిదారులకు అందజేశారు. ఆడబిడ్డల వివాహ ఖర్చు భారం కావద్దని ఉద్దేశంతోనే దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి ద్వారా ఆడబిడ్డల వివాహానికి పెద్ద మామగా కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి 100,116 రూపాయలను అందజేస్తున్నారని కొనియాడారు.

స్వరాష్ట్రంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఒక అన్న లాగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయంలో లాంచనంగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను అన్ని మండల, గ్రామాల్లో ఎర్పాటు చేసిన కేంద్రంలో పంపిణి చేస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాల పండుగలకు తోఫాలతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి సాదిస్తు ముందుకు సాగుతోందని తెలిపారు.

మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గారు గడచిన 10 ఏళ్లుగా బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్నారని ఈ రోజు స్వయంగా భద్రాచలం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను, ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రిక పథకమైన కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గారు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేద్దాం...

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తెద్దాం

ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిది

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం మునిగేపల్లి కేశవాపురం గ్రామాలలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సమ్మేళనం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ప్రచారంలో భాగంగా కడప గడప ప్రచారం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి పాల్గొని గడపగడపకు గ్యారెంటీ కార్డు అందించినారు. పది సంవత్సరాలు గా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయి ఏ లక్ష్యంతో అయితే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో ఆ లక్ష్యం నెరవేరలేదు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజలు ఏం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ సభలో ఆర్ గారంటీ కార్లు ఇవ్వడం జరిగింది. మహిళలకు నెలకు 2500 రైతు కూలీలకు కూలి బంధు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంట గ్యాస్, 500 ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటికి ఐదు లక్షలు, ఉద్యోగులకి నిరుద్యోగ భృతి, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించే దిశలో కాంగ్రెస్ పార్టీ మీకు పని చేస్తది బిజెపి కేంద్రంలో



బి ఆర్ ఎస్ రాష్ట్రంలో నిరుద్యోగులను రైతులను చేతి వృత్తి వారిని నట్టేట ముంచుతూ ఓట్లు రాగానే ప్రజలకు మాయ మాటలు అబద్ధాలు అమలు గాని పథకాలు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తుంది. మూడెకరాలు, డబల్ బెడ్ రూమ్, నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి, అటకెక్కిచ్చి ఇప్పుడు గృహలక్ష్మి దళిత బంధు, బీసీ బంధు అంటూ కేసిఆర్ మల్ల మిమ్మల్ని మోసం చేస్తాడు కనుక ఈసారి మన కాంగ్రెస్ పార్టీ నీ కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా అధికారంలోకి తీసుకురావాలి. మన అందరి బాధ్యత నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖలో లీడర్లు ఓటర్లు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఖచ్చితంగా రాహుల్ గాంధీని అధికారంలోకి



తీసుకు రావాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏదైతే మేనిఫెస్టోలో చెప్పిందో అవన్నీ కచ్చితంగా అమలు అవుతాయి అని నాయకులు గడపగడపకు ప్రచారంలో తెలియజేసినారు.



# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని నాగులవంచ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల ప్రమోషన్ పై వెళ్లిన నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి శాంతయ్య సన్మాన సభలో మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎక్కడికి వెళ్లినా ఆదరణ ఉంటుందని ఆయన తెలిపారు . ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు వారికి సమాజంలో కూడా మంచి గుర్తింపు ఉంటుందని అని తెలిపారు .కార్యక్రమంలో సర్పంచ్ బండి రమాదేవి ,విద్యా కమిటీ చైర్మన్ అయితం రమేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు అఫ్జల్ జాని, సుంకర స్వాతి, మోదుగు సుధాకర్ ,ఎస్కే కరీముల్లా, గ్రామ పెద్దలు బండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరస్ వల్ల నష్టపోయిన మిర్చి రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరస్ వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ఎకరానికి లక్ష రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండలం రాంఖ్యా తండా గ్రామంలో వైరస్ తెగులు వల్ల నష్టపోయిన మిర్చి తోటలను ఏఐపీకేఎస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి బృందం పర్యటించి మిర్చి తోటలను పరిశీలన జరిపింది. సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి సాగు చేయగా మిర్చి తోటలకు వైరస్ తెగులు సోకడంతో వేలాది రూపాయల క్రిమిసంహారక మందులు ఉపయోగించినప్పటికీ వైరస్ పూర్తిగా కంట్రోల్ కాక పోవడంతో తోటలను పీకివేసి రైతాంగం వేలాది రూపాయలు నష్టపోతున్నారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారులు పరిశీలించి సలహాలు ఇవ్వాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు .ప్రకృతి వైపరీత్యాలు ,వాతావరణ వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి ఆదుకోవాల్సిన బాధ్యత



ప్రభుత్వాలదేనని వారన్నారు.ఫసల్ భీమా యోజన పథకాన్ని ప్రభుత్వం చెల్లించే వాటా తగ్గించిందనే నెపంతో రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టలేదు. ఫలితంగా రైతాంగానికి బీమా సౌకర్యం లేకపోవడంతో ఈ వాతావరణ వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం రావడం లేదు. కనుక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించి లక్ష రూపాయలు ఎకరానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భీమా యోజన పథకాన్ని అమలు విషయములో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నేపాన్ని ఒకరిపై ఒకరు నెట్టుకొంటూ రైతాంగంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, ఫలితంగా వేలాది రూపాయలు రైతాంగం నష్టపోతున్నారని విమర్శించారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి లక్ష రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ నాయకులు కేళోత్ లక్ష్మణ్, ధరావతు లక్ష్మణ్ జాటోత్ ప్రేమ్ సింగ్, ఇస్లావత్ రమేష్, కేళోత్ జార్జి తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ బియ్యం లక్ష్యం మేరకు

# అందించాలి

ఖమ్మం టౌన్, అక్టోబర్ 4, కెరటం న్యూస్

సిఎంఆర్ బియ్యం లక్ష్యం మేరకు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, కల్లూరు లోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు లోని విజయ శ్రీ రైస్ మిల్, రామకృష్ణ రైస్ మిల్లులలో అదనపు కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రబి సీజన్లో రైస్ మిల్లులకు సరఫరా చేసిన ధాన్యాన్ని రైస్ ఆడించి ఎఫ్సిఐ గోడౌన్లకు తరలించాల్సి ఉందన్నారు. కానీ లక్ష్యం సాధించక, ఇంకా కొంత బియ్యం పెండింగ్లో ఉండడం వల్ల వారిని వెంటనే ధాన్యాన్ని ఆడించి రైస్ ను ఎఫ్సిఐ గోడౌన్లకు తరలించాలని మిల్లర్లకు సూచించారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా పౌరసరఫరాల డిటి సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.



# ఐక్య కార్యాచరణతోనే..

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

**సీపీఐ (ఎం) ఆధ్వర్యంలోని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

**రాజకీయ పక్షాలు, జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల హాజరు**

**జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలి**

**ప్రభుత్వం, కలెక్టర్ స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడి**












వనం నాగయ్య, కెరటం న్యూస్

ఐక్య కార్యాచరణతో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించుకుందామని జర్నలిస్టు సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధి చూపాలని కోరారు. జర్నలిస్టుల కోసం ఖమ్మంలో కేటాయించిన 23 ఎకరాల స్థలానికి అధిక ధర నిర్ణయిస్తూ జారీచేసిన జీవో 591ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు. దీనికున్న అవరోధాలను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , కలెక్టర్ వి పి గౌతమ్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. లేదంటే అఖిలపక్షాలు, జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, జర్నలిస్ట్ సంఘాల నేతలు, జర్నలిస్టులు మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ కు సమయం ఆసన్నం అవుతున్న దృష్ట్యా దాదాపు 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జనవరిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ఏకైక హామీగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారన్నారు. ఈ మేరకు తొలుత ఐదు, ఆ తర్వాత 23 ఎకరాలకు పైగా కేటాయించినా... పది నెలలు అవుతున్నా జర్నలిస్టులకు అందుబాటులోకి రాకపోవడాన్ని తప్పుబట్టారు. జర్నలిస్టులకు ఉచితంగా స్థలాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం దానికి భిన్నంగా జీవో 591 విడుదల చేసి, రూ. కోట్లు చెల్లించాలనడం తగదన్నారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.. లేనిపక్షంలో జర్నలిస్టు యూనియన్లు, రాజకీయ పక్షాలతో కలిసి సంఘటితంగా జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని నున్నా హెచ్చరించారు. జీవో మార్చాలి, లేదంటే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ను బేస్ చేసుకుని కనీస ధరకు జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావీద్ పిలుపునిచ్చారు. రూ. కోట్ల విలువ కడితే అంత మొత్తాన్ని సామాన్య జర్నలిస్టులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లిస్తారని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు రాసే జర్నలిస్టులు గూడు కోసం అడుక్కోవడం బాధాకరమని సిపిఐ జిల్లా నాయకులు శివరామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం, కలెక్టర్ పైన ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి, జర్నలిస్టుల కాలనీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్న సీఎం కేసీఆర్ ఆ మాటే మరిచారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రామనారాయణ అన్నారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు ఉంటే వారిలో 20వేల మంది వరకు ఇళ్ల స్థలాలు రానివారు ఉన్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తామన్న మంత్రి అజయ్ కుమార్ ఏ మేరకు స్పీడప్ చేశారని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో విధి విధానాలు, నియమ నిబంధనలపై స్పష్టతనివ్వడంలో మొదటి నుంచి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కనిష్ట స్థానిక ధర ఆధారంగా విశిష్ట అధికారాలతో కలెక్టర్ జర్నలిస్టు ఇళ్ల స్థలాలను కేటాయించే అవకాశం ఉందని కేసీఆర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు తెలిపారు. ముందే ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అవరోధం కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లలో అన్ని వర్గాలకు వరాలు కురిసినా జర్నలిస్టులపై మాత్రం ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని సొసైటీ కార్యదర్శి ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు ఐక్య కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వడ్డేల్లి విజయ్, సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి, వివి రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొబ్బల సౌజన్య, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జర్నలిస్ట్ సంఘాల నేతలు పల్లా కొండల్ రావు, వనం వెంకటేశ్వర్లు, కనకం సైదులు, ఆవుల శ్రీనివాస్, ఉషోదయం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వెంకట్రావు, మైస పాపారావు, నర్వనేని వెంకట్రావు, శ్రీధర్, తేనె వెంకటేశ్వర్లు, పారుపల్లి కృష్ణారావు, గుద్దేటి రమేష్, సాతుపాటి రామయ్య, జి. వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశా జ్యోతి నామ

**నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం**

**సిరిపురం ఆటో అడ్డా డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పేద, బడుగు వర్గాల ఆశా జ్యోతి ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వైరా బస్టాండ్ వద్ద బుధవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో సిరిపురం ఆటో అడ్డా ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న నల్లమల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఒక వైపు నామ ప్రజా ప్రతినిధి గా విస్తృత మైన సేవాలందిస్తూనే మరో వైపు తన తండ్రి నామ ముత్త య్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా విభిన్న రకాలైన సేవలు అందించడం ఒక చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టెలికాం జిల్లా సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు మోరంపూడి ప్రసాద్, మోరంపూడి బాబూరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, ఏదునూరి శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జి సింగవరపు నరేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రగిడిల్ల నాగయ్య, కార్యదర్శి ఇనుపనూరి శ్రీనివాసరావు, వాకదాని రాంబాబు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లోనే..

# అమలు చేయాలి

### ఐద్వా రాష్ట్ర నాయకులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ డిమాండ్. ఛలో డిల్లీకి తరలి వెళ్ళిన ఐద్వా నాయకులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బీజేపీ పాలనలో మహిళల పైన నిత్యం దాడులు, లైంగిక వేధింపులు, హింస పెరిగిందని, మణిపూర్ మారణకాండ నుంచి ప్రజల దృష్టిని మరల్చి రానున్న ఎన్నికలలో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం మహిళల పైన కపట ప్రేమ చూపిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చిందని, కాలయాపన చేయకుండా మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లో అమలు చేయాలని ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5 గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో పాల్గొనటానికి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఐద్వా నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బిజెపి పాలన నుంచి మహిళలను, దేశాన్ని రక్షించుకోవాలని, మోడీ పాలనలో మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, బతుకుదెరువు పైన ముందు ఎన్నడు లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ఏం మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ బట్ట కట్టాలన్నది బిజెపి నాయకులు శాసిస్తున్నారని, మరోపక్క నిత్యవసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద అరాచక పాలనకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకులు మెరుగు రమణ, షేక్ మేహారూనీసా బేగం, పయ్యావుల ప్రభావతి, పత్తిపాక నాగసులోచన, గుడిమెట్ల రజిత, బాగం అజిత, పెండ్యాల సుమతి, కత్తుల అమరావతి, షేక్ పైనాబి, జాజిరి జ్యోతి, సైయ్యద్ నూర్జహాన్, గోడేటి రాజేశ్వరీలతో పాటు మొత్తం 54 మంది ఐద్వా నాయకులు ఛలో డిల్లీ కి బయలు దేరి వెళ్లారు.

---

### తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మద్ది సింగిరెడ్డి భార్య

# అనసూర్య మృతి

## నివాళులర్పించిన తమ్మినేని



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,దళ కమాండర్ అమరజీవి మద్ది సింగిరెడ్డి సతీమణి మద్ది అనసూర్య (82) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోలేపల్లిలో అనసూర్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు సింగిరెడ్డి కుటుంబం చేసిన సేవలను కొనియాడారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు కలరు.వారి కుమారుడు మద్ది వెంకటరెడ్డి సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.అనసూర్య మృతదేహాన్ని సందర్శించి నివాలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,జిల్లా నాయకులు యర్రా శ్రీను,మేరుగు సత్యనారాయణ,ఊరడి సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు నందిగామ కృష్ణ,వడ్లమూడి నాగేశ్వరావు,ఏటుకూరి ప్రసాద్ రావు,పొన్నం వెంకటరమణ, అద్దంకి తిరుమలయ్య,కొండం కరుణాకర్,దుండగల రాంబాబు, సిహెచ్. రత్నం, సిహెచ్.రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, కుర్మారావు, శేఖర్,టిడిపి నాయకుడు యలమద్ది శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు వెంకన్న, మహబూబ్ అలీ, రామస్వామి తదితరులు నివాళులర్పించారు.

---



## ఉమ్మడి జిల్లాలో ఇళ్ల పంపిణీ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన జిల్లా పట్టాల పంపిణీ , డబుల్ బెడ్ రూమ్ , గృహలక్ష్మి పథకంలో ఎంపీక చేసిన లబ్ధిదారుల అంశంలో అనేక అవక తవకలు జరిగాయని , నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని , వీటిపై అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్ నజీమా, కో కన్వీనర్ జి. నరేంద్ర డిమాండ్ చేశారు . బుధవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఐక్య వేదిక కోకన్వీనర్ లు బానోతు బద్రు నాయక్ నాయక్ , మట్టి ప్రసాద్ , వీరన్న నాయక్ , నాగేంద్ర నాయక్ , ఉపేంద్రభాయి , రవీంద్ర నాయక్ , శ్రీనివాస్ నాయక్ , జంగిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

---

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై

# ఎమ్మెల్యేకి వినతి పత్రం

కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్

గత వారం రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు అందులో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ గారికి తమ సమస్యలు పరిష్కరించాలని అమ్మకు కానీ తమకు నెలకు వెయ్యి రూపాయల వేతనంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గతేడాది మార్చి లో పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ విడుదల చేయలేదని వెయ్యి రూపాయల వేతనంతో ఎలా కుటుంబాన్ని గడపాలని వాపోయారు. తమకు కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ పెంచి మెనూ అమలు చేయాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫాం



కాటన్ వస్తువులు ఐడి కార్డులు ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని వారు విన్నవించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ సుల్తానా, కుమారి, ఈసం రాణి, నజ్మా, పొంబోయిన లక్ష్మి, ఐలమ్మ, జయ, యాదమ్మ, సరిత, విజయ, లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

---




## మహాసభలను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, కెరటం న్యూస్

అక్టోబర్ 5వ తేదీన ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా ఎనిమిదో మహాసభలు పగడాల వెంకన్న కేపీఎల్ నగర్ (సీతారామ ఫంక్షన్ హాల్) నేలకొండపల్లిలో 200 మందితో జరుగుతున్నాయని ఎంపికైన ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ బుధవారం పట్టణములో జరిగిన సంఘం నిర్వహణ సమావేశంలో తెలిపారు. మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది పెండ్యాల వాసు దేవరావు వ్యవహరిస్తున్నారని, ఆయన సభలో తొలిపలు పలుకుతారని, మహాసభలను టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు ప్రారంభించి ప్రసంగిస్తారని, వక్తలుగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ప్రదీప్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు సివై పుల్లయ్య పార్టీ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రసంగిస్తారని, సంఘం జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు మహాసభలతో అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు, ఐ ఎఫ్ టి యు,,ఏ ఐ పి కే ఎం ఎస్, ఏ ఐ పి కే ఎస్ , బి ఓ సి ప్రతినిధుల సౌహార్ద సందేశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

---

## ఆశా వర్కర్లు,మధ్యాహ్న భోజన కార్మికుల మానవహారం

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి



తమ సమస్యల పరిష్కారం కోసం 11 రోజులుగా ఆశా లు, వారం రోజులుగా మధ్యాహ్నం భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈరోజు సమ్మె శిబిరం నుండి ప్రదర్శనగా రెండు రంగాల కార్మికులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షత వహించగా సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడారు. ఈ మానవహారంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మేదరి మంగతాయి విక్టోరియా, స్వరూప, రమణ, నాగమణి, భారతి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జంగా కళ్యాణి, కుమారి, సరోజ, కమ్లి పద్మ పాల్గొన్నారు.